**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 25.09.2017.**

# వృద్ధులు మరియు దివ్యాంగులకు అమ్మవారి దర్శనం కల్పించిన విజయవాడ పోలీస్ శాఖ

దసరా ఉత్సవాల నేపథ్యంలో సేవలో భాగంగా వృద్ధులు అదే విధంగా దివ్యాంగులకు పోలీస్ కమీషనర్ ఆదేశాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రిపై అమ్మవారి అంతరాలయం దర్శనం కల్పిస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో ది.25.9.17న నడువలేని స్థితిలో ఉన్న వృద్ధులు అలాగే దివ్యాంగులు మొత్తం 300 మందికి అమ్మవారి అంతరాలయం దర్శనం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు దర్శనం కోసం వచ్చిన వృద్ధులు అలాగే దివ్యాంగులను అప్యాయంగా పలకరించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండపై జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ.... అమ్మవారి దర్శనం చేసుకోవాలని ఉన్నా వృద్ధాప్యం వలన గానీ, ఇతర కారణాల వలన గానీ దర్శనం చేసుకోలేకపోయిన వృద్ధులు అలాగే దివ్యాంగులకు రోజువారి విధుల్లా కాకుండా ఇదొక సేవగా భావించి వారికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనం కల్పించడం జరుగుతుందని, వారందరికీ అమ్మవారి ఆశీర్వాదం కలగాలని ఆయన ఆకాంక్షించారు.

--xx--